ముంగిళ్లలో సంక్రాంతి శోభ

- ఘనంగా భోగి
- నేడు సంక్రాంతి వేడుకకు సర్వం సిద్ధం
- ఉత్సాహంగా పతంగులు ఎగరేసిన చిన్నాపెద్దలు
- ఘుమఘుమలాడిన పిండివంటలు

భోగి పండుగను శనివారం సంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. మహిళలు తమ ఇళ్ల వాకిళ్లలో పండుగ సంస్కృతిని ప్రతిబింబించే రంగవల్లులు వేశారు. ముగ్గుల నడుమ గొబ్బెమ్మలను ఉంచి భోగిపళ్లను పెట్టారు. వేకువ జామునే భోగి మంటలు వేశారు.

– సాక్షి నెట్‌వర్క్


బోధన్ రూరల్‌లోని బెల్లాల్‌లో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు, చిన్నారులు


కోటగిరిలో ముగ్గు వేస్తున్న చిన్నారి


రుద్రూర్‌లోని చిక్కడపల్లిలో భోగి మంటలు వేస్తున్న సర్పంచ్ తదితరులు


మామిడిపల్లిలోని ఆదర్శనగర్‌లో..


వర్నిలో భోగి మంటలు వేసిన గ్రామస్తులు


మోర్తాడ్‌లో భోగి మంటలు వేస్తున్న కాలనీవాసులు


హాసాకొత్తూర్‌లో..


కమ్మర్‌పల్లిలో విజేతలకు బహుమతుల ప్రదానం


కోటగిరిలోని పోచారం కాలనీలో..


ఆర్మూర్‌లో ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులందిస్తున్న కంచెట్టి గంగాధర్


కిసాన్‌నగర్‌లో గాలి పటాలను పంపిణీ చేస్తున్న వీరాయూత్ సభ్యులు


ఆర్మూర్‌లో పతంగులు ఎగురవేస్తున్న యువకులు,చిన్నారులు


కోటగిరిలో చిన్నారులకు భోగిపళ్లు పోస్తున్న దృశ్యం


ఎత్తొండ క్యాంపులో ముగ్గుల పోటీలు


ఆర్మూర్‌లో ఇళ్ల ముందు ముగ్గులేస్తున్న చిన్నారులు


వర్నిలో..


ఆర్మూర్‌లో పతంగుల దుకాణాల వద్ద సందడి


రుద్రూర్‌లో..


మోస్రాలో పతంగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

క్లుప్తంగా

హన్మాన్ ఆలయానికి నిధులు



రుద్రూర్ : చందూర్ మండలం లక్ష్మాపూర్ శ్రీ హన్మాన్ ఆలయ నిర్మాణానికి రూ. 60 లక్షల నిధులు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మంజూరైనట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. మందిర నిర్మాణానికి దేవాదాయ శాఖ ద్వారా రూ. 50 లక్షలు, ప్రహరీకి ఎస్‌డీఎఫ్ ద్వారా రూ. 10 లక్షలు స్పీకర్ మంజూరు చేయించాలని వారు పేర్కొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



కోటగిరి : పోతంగల్ మండలంలోని లింగాపూర్ లో శనివారం అమ్మానాన్న సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 20 మంది నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు ఏలూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వహించారు. ముఖ్య అతిథిగా కొప్పర్గ మాజీ సర్పంచ్ జమీల్ పటేల్, సర్పంచ్ దేగం హన్మంతు,రాచప్ప, మారుతి గౌడ్, హవగిరి రావు, సాయులు తదితరులు పాల్గొన్నారు.

నవీపేట్‌లో..



నవీపేట : మండల కేంద్రంలోని నిరుపేదలకు ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో శనివారం నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. స్థానిక వెంకటేశ్వర ఆలయంలో లోకకల్యాణార్థం యజ్ఞ, హోమం నిర్వహించాక పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ బోధన్ నియోజకవర్గ నాయకులు వడ్డి మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ మల్లేశ్, ఆర్య సమాజ్ ప్రతినిధులు వసంత్‌కుమార్, గంజి సాయన్న, నాగేశ్వర్‌రావ్, శ్రీనివాస్‌గౌడ్, గణేశ్, సంజీవ్‌రెడ్డి, నరేంద్ర శేఖర్, మహరాజ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సాయం



కోటగిరి : మండలంలో ఇటీవల ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన నిరుపేద కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సాయం అందజేశారు. నాలుగు కుటుంబాలకు రూ. 5వేల చొప్పున నగదును అందజేశారు. కోటగిరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో బోర్లం చిన్న అబ్బయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ యలమంచిలి శ్రీనివాస్, కోటగిరి ఎంపీటీసీ కొట్టం మనోహర్, పార్టీ అధ్యక్షుడు షాహీద్, వహీద్, సుద్దులం మాజీ సర్పంచ్ పీర్యా నాయక్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయునిపై దాడి అమానుషం



పెర్కిట్(ఆర్మూర్): కోటగిరి ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై దాడి చేయడం అమానుషమైన చర్య అని మానవ హక్కుల వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రపాటి మాధవ రావు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని యాల్ల రాములు మెమోరియల్ హాల్‌లో శనివారం సీపీఐ, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు మాధవ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా నాయకుడు పోచన్న, న్యూ డెమోక్రసీ నాయకులు సూర్య శివాజీ, దాసు, ఆరెపల్లి సాయిలు తదితరులున్నారు.

కొనసాగిన నిరాహార దీక్షలు

బోధన్ : బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 27వ రోజుకు చేరాయి. దీక్షలో విద్యార్థి జేఏసీ ప్రతినిధి శివకుమార్, అన్వర్ అలీ, జమీర్‌లు కూర్చున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు గంగారెడ్డి, న్యాయవాదులు అడ్లూరి శ్రీనివాస్, శంకర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కార్మిక నేతకు ఘన నివాళి

బోధన్ : పట్టణ కేంద్రంలోని రాకాసిపేట్‌కు చెందిన ఎన్డీఎస్ఎల్ విశ్రాంత కార్మికుడు, సీఐటీయూ, కార్మిక సంఘ నాయకుడు ఓటర్‌కార్ సాయిలు గుండెపోటుతో మృతి చెందగా శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రలో సీపీఎం, సీఐటీయూ వివిధ కార్మిక సంఘాల జిల్లా, డివిజన్ ప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో అంత్యక్రియలకు తరలివచ్చారు.

చదువుతోనే బంగారు భవిత


విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్న ప్రొఫెసర్లు చింత గణేశ్, చింత మోహన్

కమ్మర్‌పల్లి : పిల్లల బంగారు భవితకు చదువే ఉత్తమ మార్గమని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్, టీఎస్‌పీఎస్సీ సిలబస్ కమిటీ సభ్యులు చింత గణేశ్, విద్యావేత్త, హైదరాబాద్ ఆర్సీరెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఫ్యాకల్టీ మెంబర్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ చింత మోహన్ పేర్కొన్నారు. శనివారం కమ్మర్‌పల్లి పద్మశాలీ కల్యాణ మండపంలో మండల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలీ విద్యార్థుల ప్రతిభ పురస్కారాలు కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. టెన్త్, ఇంటర్, ఎంసెట్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన 60 మంది విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు చింత తిరుపతి, ఉపాధ్యక్షులు రాజుల కృష్ణమురళి, గురుడు శ్రీకంఠం, ప్రధాన కార్యదర్శి నల్ల భూమేశ్వర్, కోశాధికారి పోతు ధరణికుమార్, కమ్మర్‌పల్లి అధ్యక్షుడు చింత హన్మంతు, ఉపాధ్యక్షుడు చింత ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆపన్నహస్తం సీఎంఆర్‌ఎఫ్


కోటగిరి మండల లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న స్పీకర్ పోచారం

కోటగిరి : కోటగిరి, పోతంగల్ ఉభయ మండలాల్లోని లబ్ధిదారులకు శనివారం స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. 13 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 4 లక్షల చెక్కులను బాన్సువాడలోని తన స్వగృహంలో అందజేశారు. జెడ్పీ కోఆప్షన్ మెంబర్ కల్లూర్ సిరాజ్, టిఆర్ఎస్ మండల కన్వీనర్ ఎజాజ్ ఖాన్, జల్లాపల్లి ఫారం సర్పంచ్ షేరు, కోటగిరి కన్వీనర్ అనిల్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

వర్నిలో..

వర్ని: వర్ని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురు బాధితులకు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు వెలగపూడి గోపాల్ మండల పార్టీ అధ్యక్షుడు కలాల్‌గిరి, మండల రైసొస సింగంపల్లి గంగారం, సర్పంచ్‌లు మైసన్ వెంకటి, ఎంపీటీసీలు మధు, బక్క నారాయణ, నాయకులు దశరథ్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్‌లో..

రుద్రూర్ : మోస్రా మండలంలోని తిమ్మాపూర్, మోస్రా గ్రామాలకు చెందిన ముగ్గురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మండల ప్రజాప్రతినిధులకు అందచేశారు. తిమ్మాపూర్ సర్పంచ్ సున్నం భూమయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు ఫిరోజ్, బీఆర్ఎస్ మండల కార్యదర్శి వంగ సాయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


వర్ని లబ్ధిదారులకు చెక్కులిస్తున్న స్పీకర్

డబుల్ బెడ్‌రూం ఇళ్లకోసం కొనసాగుతున్న సర్వే



ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని 36 వార్డులో డబుల్ బెడ్‌రూం సర్వే కొనసాగుతుంది. ఆర్మూర్ ప్రజలు డబుల్ బెడ్‌రూంల కోసం దరఖాస్తులు చేస్తుకున్నారు. కాగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మున్సిపల్, రెవన్యూ అధికారులు ఇంటింటికీ వెళ్లి దరఖాస్తుదారుల ఆధార్‌కార్డు, ఇంటి నెంబర్, ఓటర్ ఐడి, ఇళ్లు ఉన్నాయా లేదా అని విచారిస్తున్నారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు



ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని జంబిహనుమాన్ ఆవరణలోని అయ్యప్ప ఆలయంలో శనివారం అయ్యప్ప సేవా సమితి, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పూజ నిర్వహించారు. వేదపండితులు వెంకన్న, నర్సింగరావు, అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా ప్రధానకార్యదర్శి పెంట జలంధర్, జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గొర్త దేవేందర్, గురుస్వామి గంగాధర్ గౌడ్, శ్రీహరి ఉన్నారు.

శ్రీరామమందిరంలో అన్నదానం



బోధన్‌టౌన్(బోధన్) : పట్టణంలోని శక్కర్‌నగర్ కాలనీలో హిందు ధర్మ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శ్రీరామమందిరంలో శనివారం అన్నదానం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

పంత పెద్దమనుషుల ఎన్నిక

నందిపేట్(ఆర్మూర్): నందిపేట మండల కేంద్రంలోని బలుగం పంత పెద్ద మనిషిగా గాండ్ల సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నందిపేట జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైన గాండ్ల సంతోష్‌ను, ఉపాధ్యక్షుడు నడుకుడ ప్రశాంత్‌ను తోటి కులస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నడుకుడ సంజీవ్, దుబాయి శ్రీను, మంద మహిపాల్, దేవరెడ్డి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధనుర్మాసోత్సవాలు

ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శనివారం పలు ఆలయాల్లో గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులను అలంకరించి కల్యాణం జరిపించారు. పెద్దఎత్తున భక్తులు కల్యాణంలో పాల్గొన్నారు.


మోస్రాలో వేంకటేశ్వరాలయంలో గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు


సారంగాపూర్ కోదండ రామాలయంలో..


ఆర్మూర్ పట్టణంలోని రామాలయంలో..


జలాల్‌పూర్‌లో..


బోధన్ పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు